జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 10 | ఏప్రిల్, 2025 | పేజీలు 8

# ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మంలోని ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

6 లో



# పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగంపెంచాలి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలనిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, అటవీ, రెవెన్యూ భూముల సమస్యలపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టామన్నారు. పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రవేశ ద్వారం సిద్ధమవుతున్నట్లు అన్నారు. ప్లాట్ ఫామ్స్, రిషిప్షన్ సెంటర్, సఫారీ కోసం అంతర్గత రోడ్లు, సోలార్ వాటర్ తదితర సౌకర్యాల కల్పన జరుగుతున్నట్లు అన్నారు. స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటుకు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం చేయాలి**

**అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష**

# సమాజంలో విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుంది

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి** విద్య తోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపుతో పాటు మనకు అస్తిత్వం లభిస్తుందని, భవిష్యత్తులో బంగారు బాటకు చదువు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం డా. బీఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. విద్యార్థినిలు ప్రదర్శించిన ప్రదర్శనలు కలెక్టర్ తో పాటు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి ప్రస్తుతం మనకు అందుతున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం ప్రణాళికా బద్ధంగా శ్రమించాలని, మనం ఎటువంటి పరిస్థితుల నుంచి వచ్చిన ఉన్న సదుపాయాలు, విద్యను వినియోగించి గొప్ప విజయాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. బాలికలు చిన్న లక్ష్యాలు కాకుండా పెద్ద కలలు కనాలని, విద్యార్థినులకు కెరియర్ గైడెన్స్ ఇచ్చేందుకు అవసరమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. జీవితంలో మనం గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత సమాజంలో నలుగురికి సహాయం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని అన్నారు. మన స్నేహితులలో ఎవరైనా ఇబ్బందికర పరిస్థితిలో ఉంటే సహాయం అందించాలని, ఇతరులతో కలిసి ఎదిగే ఆలోచన పెట్టుకోవాలని అన్నారు. ప్రతిరోజు మనకు అనేక ఆటంకాలు వస్తాయని, వాటిని ఎలా దాటుతామనే అంశంలో విజేత ఉంటారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులాల బాధ్యులు రాజలక్ష్మి , స్వరూప రాణి, ఎన్నారై పౌండేషన్ భాధ్యులు రామకృష్ణ, బాబు బాయన్న, కట్టా సాగర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోటెత్తిన ‘యర్రా’ దండు

**(ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరం ఎరుపుమయమైంది. సీపీఐ(ఎం) అఖిల భారత 24వ మహాసభలకు ప్రతినిధిగా హాజరై ఆకస్మికంగా మృతి చెందిన యర్రా శ్రీకాంత్‌కు బుధవారం అంతిమ వీడ్కో లు పలికారు. వేలాదిగా జనం తరలివచ్చారు. పార్టీ శ్రేణులు సైతం భారీగా కదలివచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హాజరయ్యారు. శ్రీకాంత్ భౌతి కకాయంపై సీపీఐ (ఎం) పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. అరుణ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పిం చారు.

**శ్రీకాంత్ అంతిమయాత్రకు వేలాదిగా జనం**

**హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం..**

**పోలిట్‌బ్యూరో సభ్యుడు అరుణ్‌కుమార్ నివాళి**

4 లో

**పాడె మోసిన అరుణ్, పోతినేని, నున్నా**

**సంతాప సభలో శ్రీకాంత్ ఔన్నత్యాన్ని స్మరించుకున్న నేతలు**

## సమగ్ర పోషణతో ఆరోగ్యం పరిపూర్ణం




**సత్తుపల్లి, ఏప్రియల్ 9 (ప్రజా జ్యోతి) :** సమగ్ర పోషణతో ఆరోగ్యం పరిపూర్ణంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి అన్నారు. బుధవారం అయ్యగారి పేట.. 5 సెంటర్లో పోషణ్ పక్వాడ్ పక్షోత్సవంలో భాగంగా ఆమె బాలింతలకు, చిన్నారులకు, గర్భిణీలకు అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 8నుంచి 22 వరకు పక్షోత్సవాలు జరుగుతాయని, ముఖ్యంగా గోల్డెన్ డేస్ వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గర్భిణీ మొదలైన దగ్గర్నుంచి, డెలివరీ అయిన తర్వాత బిడ్డకు రెండు సంవత్సరాలు వరకు పాలు ఇవ్వవచ్చని, ఆరోనెల తర్వాత అదనపు ఆహారాన్ని అందజేయాలని, గర్భిణీగా ఉన్నప్పుడు ఆమె తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం వంటివి కుటుంబ సభ్యులతో కలిసి అవగాహన కల్పించారు. పిల్లలకు ప్రతినెల బరువులు తీసి వారి లోపాలు ఏమైనా ఉంటే ఆహారం ద్వారా సమతుల్య చేయవచ్చని, వారికి వ్యాక్సిన్ వంటివి టైం ప్రకారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. శ్యామ్ మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి నార్మల్ స్థితికి తీసుకొచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆకుకూరలు తీసుకోవడం వల్ల గర్భిణీలకు ఎంతో లాభదాయకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శారా రాణి ఏఎన్ఎం తాయమ్మ, అంగన్వాడీ టీచర్లు స్వాతి రహీమ్ తన్నీస బేగం, రాధా రామాదేవి, భారతి ఆశ వర్కర్లు,అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## పలు సెంటర్లో చలివేంద్రం ఏర్పాటు




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా పలు సెంటర్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తూ పార్కుల్లోని మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు ఖమ్మం నగర పాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. పార్కులలో ఉన్న మొక్కలకు నీరు అందిస్తూ, అవి పెరిగేలా అవసరమైన సంరక్షణ కల్పించబడుతోంది. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పార్కుల్లో ఈ చర్యలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పార్కులు పచ్చదనంగా, పరిశుభ్రంగా, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని కలిగించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## ఆడ పిల్ల పుట్టటం వరం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** ఆడ పిల్ల పుట్టటం వరంలాంటిదని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు పేర్కొన్నారు. మండలం లోని సుర్దేపల్లి లో ఆడ పిల్ల పుట్టిన ఇంటికి బుధవారం వెళ్లి చిన్నారి ని. ఆశీర్వదించారు. పండుగ వాతావారణం మధ్యలో తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఆడ పిల్ల పుట్టిన దగ్గర నుంచి వారికి సరైనా అవగాహన కల్పిస్తే...అన్ని రంగాలలో ముందు వరసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్.ఆర్అండ్‌బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి ఖమ్మం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఆపదలో ఉన్న వారికి రక్త దానం చేయడం ప్రాణదానం చేసి నట్లేనని ఎస్ ఆర్ బి జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు. బుధవారం కళాశాల ఐ.క్యూ.ఏ.సి- జువాలజీ, ఎన్.ఎస్.ఎస్,ఎన్.సీ.సి., ఖమ్మం లయన్స్ క్లబ్, ప్రభుత్వ ఆసుపత్రి రక్తానికి కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు రక్త దానం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకన్నా రక్త దానం ఉన్నతమైనదని అభిప్రాయపడ్డారు. వివిధవిభాగాల విద్యార్థులు 70మంది స్వ చ్ఛందంగా రక్త దానం చేసినందుకు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్. శాస్త్రి, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ -జువాలజి విభాగాధిపతి డా.ఎం.సునంద, ఎన్.ఎస్.ఎస్. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎస్.శ్రీనివాసరావు, కళాశాల పీ.ఓలు, డా.ఎం.పిచ్చయ్య, డా.ఎం.కార్తీక్, డా.సుజిత్ రెడ్డి, ఎన్.సి.సి ఆఫీసర్ డా.ఓంకార్, ఆసుపత్రి రక్త నిధి ఇంఛార్జ్ డా.ఎల్.సందీప్ కుమార్, లయన్స్



క్లబ్ కార్యదర్శి డా.బొల్లికొండ శ్రీనివాస రావు, జువాలజీ అధ్యాపకులు డా.శ్రీనివాస్ శరీన్, డా.కవిత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మనిదీపాలు

### మండల స్పెషల్ ఆఫీసర్ దనసరి పుల్లయ్య

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి) :** ఆడపిల్లలే ఇంటికి మని దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులకు సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధి పదంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని డి ఏ ఓ ధనసరి పుల్లయ్య అన్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని బచ్చోడు గ్రామంలో బేటి బచావో బేటి పడావో (మా ఇంటి మణిదీపం) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బుర్ర నవీన్ అశ్విని దంపతులకు ఇటీవల పండంటి ఆడపిల్ల జన్మించింది ఈ సందర్భంగా ప్రోత్సాహకంగా మా ఇంటి మని దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో నేటి సమాజంలో మహిళల పాత్రను వివరిస్తూ మహిళ అన్ని రంగాలలో రాణించడమే కాక ఒక తల్లిగా, చెల్లిగా, భార్యగా కుటుంబ, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అమోఘమని ఆరోగ్యకరమైన సమాజ



అభివృద్ధికి పునాది మహిళలే అని అన్నారు. స్త్రీలను గౌరవిస్తూ వివక్ష లేకుండా అన్ని రంగాల్లో మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ ధనసరి పుల్లయ్య, ఎంపీడీవో షేక్ సిలర్ సాహెబ్, ఏవో నారెడ్డి సీతారాం రెడ్డి, ఎ సిడిపిఓ ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మందడపు నరసింహారావును పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మందడపు నరసింహారావు ఇటీవల మోకాలు చికిత్స ఆపరేషన్ చేయించుకున్నారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఖమ్మం వీడియోస్ కాలనీ నందు వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సిరిపురపు సుదర్శన్, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ భూక్య లక్ష్మణ్ నాయక్, భూక్య రాము, అజయ్, విజయ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 12 నుంచి గురవమ్మ జాతర

**కారేపల్లి, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ గురవమ్మా తల్లీ జాతర నెల 12 నుంచి 17 వరకు ఘనంగా జరుగనున్నాయని గురవమ్మా తల్లి ఆలయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీనివాసరెడ్డి బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పేరేపల్లి గ్రామంలో వెలసిన గురవమ్మా జాతర అంగ రంగ వైభవంగా శనివారం నుండి గురువారం వరకు జరుగుతుందని, 12 వ తేదీన ఉదయం 7 గంటల నుండి నిత్యా పూజలు ప్రారంభమై,సాయంత్రం 6 గంటలకు పసుపు కుంకుమ పూజలు, 13 వ తేదీన జల బిందెలు,14వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు అమ్మ వారి కల్యాణం,అనంతరం ఊరేగింపు,15వ తేదీన సాయంత్రం 6 గంటలకు పూల కప్పెరా, 16 వ తేదీన సాయంత్రం 6 గంటల కు గ్రామ ప్రభలు,17వ తేదీన ఉదయం 8 గంటల నుండి బోనాల సమర్పణ తో జాతర ముగుస్తుంది అని ఆయన తెలిపారు. మండల పరిధిలోని ముఖ్యనాయకులు, దాతలు, పెద్దలు,చిన్నలు, యూత్ నాయకులు



భక్తజనులందరు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులను పొంది, జాతరను జయప్రదము చేయగలరని ఆయన పేర్కొన్నారు.

# పండుగలా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు

## సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**తల్లాడ, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి న్యూస్):** ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ మండల అధ్యక్షులు రెడెం వీర మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,మండల ప్రధాన కార్యదర్శి దుర్గిదేవర వెంకటలాల్,టౌన్ అధ్యక్షుడు జివిఆర్ , మైనారిటీ నాయకులు షేక్ యూసఫ్, తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, జోనల్ చైర్మెన్ లు బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కేతినేని చలపతిరావు, దిరిశాల దాసు రావు, వైరా మార్కెట్



కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లు తూము శ్రీనివాసరావు, వజ్రాల రామిరెడ్డి, శెట్టిపల్లి లక్ష్మణరావు, ఇంజం కృష్ణార్జున రావు, చంద్రరావు, కాంపల్లి వంశీ, ఆయిలూరి శివారెడ్డి , ఇనపనూరి అంబేద్కర్, వనిగండ్ల అశోక్, వరపర్ల ఉదయ్, జొన్నలగడ్డ కిరణ్ పాల్గొన్నారు.

# మాదారంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం

**కారేపల్లి, ఏప్రిల్ 9, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము సింగరేణి మండల స్పెషల్ ఆఫీసర్ కె నవీన్ బాబు, ఎంపీడీవో, జి. సురేందర్ బుధవారం మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో జి. స్రవంతి, ఉపేందర్ దంపతులకు మహాలక్ష్మి జన్మించినందుకు వారి ఇంటికి వెళ్లి వారిని అబినందించి శాలువాతో సత్కరించి, స్వీట్లు పంచి కలెక్టర్ ఇచ్చినటు వంటి సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలను చిన్న చూపు చూడకుండా ఆడ పిల్లలకు ప్రభుత్వ కల్పించుచున్నటువంటి అన్ని సౌకర్యాలు వినియోగించుకొని పెద్ద చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయకుమార్, అంగన్వాడీ సూపర్వైజర్



దేవేంద్రమ్మ, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి

నేలకొండపల్లి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) : యాదవులు, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు... రాష్ట్రంలో అత్యధికంగా జనాభా ఉన్నప్పటికీ అనుకున్న స్థాయిలో అభివృద్ధి కాలేకపోతున్నారని అన్నారు. రాజకీయంగా, సామాజికంగా వెనకబడి ఉన్నారని అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు..వార్డు నుంచి సీఎం వరకు యాదవులు ఎదగాలని అందుకు క్షేత్ర స్థాయి నుంచి ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. 50 ఏళ్లు నిండిన ప్రతీ యాదవ్ కు రూ.3 వేల పెన్షన్. ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలను ఎక్స్ గ్రేషియా ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెలు మేపటానికి ప్రభుత్వ భూములను కేటాయించాలని కోరారు. అనంతరం నేలకొండపల్లి కి చెందిన మెగరపు రోశయ్య ను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామకపు



పత్రం ను అందించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు లిక్కి హనుమంతరావు, చెన్నబోయిన మల్లయ్య యాదవ్, మారుతి శ్రీను, తెల్లగొర్ల లింగస్వామి, రమేష్ యాదవ్, వెంకయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి )

చర్యలు తీసుకోవాలని అన్నారు. వనదర్శిని కార్యక్రమం క్రింద వందలాది విద్యార్థులు పులిగుండాల సందర్శించారన్నారు. జమలాపురం ఎకో టూరిజం పార్క్ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. టాయిలెట్ బ్లాకులు, సెక్యూరిటీ క్యాబిన్, వసతుల కల్పన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల లో ఇటీవల అగ్ని ప్రమాదం కావాలని చేసిందని, కేసు నమోదుచేసినట్లు ఆయన అన్నారు. హరితనిధి తో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కి చర్యలు చేపట్టామన్నారు. సీఏ భూముల అప్పగింతలో సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. 201 హెక్టార్ల సిఏ భూములు ఇచ్చినట్లు, ఇంకనూ 122 ఎకరాల సిఏ భూమి అప్పగించాల్సి ఉందన్నారు. ముచ్చర్ల, సింగరేణి, గుబ్బకుర్తి సిఏ బ్లాకుల్లో సమస్యలు ఉన్నట్లు, వీటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలో 23 వైల్డ్ లైఫ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల



గిరిజనులకు ఆర్వోఎఫార్ పట్టాలు ఇచ్చిన చోట బోర్లు మంజూరు చేసినట్లు, సోలార్ లైన్ కి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పులిగుండాల ఎకో టూరిజం పై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఎఫ్డివో మంజుల, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఎర్రా శ్రీకాంత్ మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక సిపిఎం రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎర్రా శ్రీకాంత్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శ్రీకాంత్ మృతి కుటుంబానికి, పార్టీకి తీరని లోటని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, మాటేటి నాగేశ్వరరావు, నాయకులు పాలడుగు పాపారావు, మందడపు రామకృష్ణ, మస్తాన్, ఖయుమ్, దడాల రఘు,ఎర్రా అప్పారావు, మాటేటి కిరణ్, లేలిన్,తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పసత్యం భౌతికయానికి నివాళులర్పించిన నాయకులు



**కారేపల్లి, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీకి చెందిన మున్నూరు కాపు సంఘ నాయకులు ఇప్ప సత్యనారాయణ బుధవారం గుండెపోటుతో మరణించినాడు. ఆయన భౌతికాయాన్ని సింగరేణి మండల, జిల్లా మున్నూరు కాపు సంఘ నాయకులు సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నివాళిలు అర్పించిన వారిలో ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకురాలు పగడాల మంజుల, సింగరేణి మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు గమిడి నరసింహారావు. ప్రధాన కార్యదర్శి ముత్యాల సురేష్. కోశాధికారి వాకటి సురేష్. సింగరేణి మండలం మున్నూరు కాపు పెద్దలు హనుమకొండ రమేష్, అడప పుల్లారావు, ఆవుల అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అన్నారుగూడెంలో అంకమ్మ జాతర ప్రారంభం

**తల్లాడ, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ, మద్దిరావమ్మ మహాలక్ష్మిమ్మ మహా జాతర గురువారం ప్రారంభం కానుంది. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లను సిద్ధం చేశారు. నేటి నుండి 14వ తేదీ వరకు జాతర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



అదేవిధంగా భక్తులకు మూడు రోజులు పాటు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రజలు భారీగా హాజరవుతారు. చివరి రోజు మహా జాతరకు భక్తులు భారీగా వచ్చి అమ్మవార్లకు పూజలు చేసే అవకాశం ఉండటంతో వేసవికాలం దృష్ట్యా దేవాలయంలో భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సకల సౌకర్యాలు కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పోటెత్తిన ‘యర్రా’ దండు

**శ్రీకాంత్ అంతిమయాత్రకు వేలాదిగా జనం**

**హాజరైన సీపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం..**

**పొలిట్‌బ్యూరో సభ్యుడు అరుణ్‌కుమార్ నివాళి**

**పాడె మోసిన అరుణ్, పోతినేని, నున్నా**

**సంతాప సభలో శ్రీకాంత్ ఔన్నత్యాన్ని స్మరించుకున్న నేతలు**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరం ఎరుపుమయమైంది. సీపీఐ(ఎం) అఖిల భారత 24వ మహాసభలకు ప్రతినిధిగా హాజరై ఆకస్మికంగా మృతి చెందిన యర్రా శ్రీకాంత్‌కు బుధవారం అంతిమ వీడ్కోలు పలికారు. వేలాదిగా జనం తరలివచ్చారు. పార్టీ శ్రేణులు సైతం భారీగా కదలివచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హాజరయ్యారు. శ్రీకాంత్ భౌతికకాయంపై సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. అరుణ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో శ్రీకాంత్ పాడెను అరుణ్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు మోశారు. శ్రీనివాసనగర్‌లోని శ్రీకాంత్ నివాసగృహం నుంచి మొదల్కెన అంతిమయాత్ర త్రీటౌన్ వ్యాప్తంగా తిరిగి కాల్వొడ్డులోని వైకుంఠ ధామంలో కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. దీనికి ముందు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన శ్రీకాంత్ స్వగృహం అక్షయ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన సంతాప సభలో నేతలు మాట్లాడారు. శ్రీకాంత్ ఔన్నత్యాన్ని చాటుతూ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని ఆర్.అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మహాసభలకు ప్రతినిధిగా హాజరైన శ్రీకాంత్‌తో 4 వ తేదీ ఉదయం తాను మాట్లాడానని, ఎంతో కలుపు గోలుగా వ్యవహరించేవారని గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో విద్యార్థి ఉద్యమాభివృద్ధికి సైతం తోడ్ప డ్డారని తెలిపారు. తాను ఎస్.ఎఫ్.ఐ.ఆలిండియా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీపీఐ (ఎం) ఖమ్మం పట్టణ కార్యదర్శిగా ఉన్నప్పటి నుంచీ శ్రీకాంత్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఆయన కుటుంబం పార్టీ కోసం నిలబడిరదని.. ఇప్పుడు పార్టీ ఆయన కుటుంబానికి అండగా నిలబడాల్సిన అవసరముందని సూచించారు. పార్టీ కేంద్ర కమిటీ తరఫున నివాళి అర్పిస్తున్నట్లు ప్రకటించారు.

**సీపీఐ (ఎం) అంటేనే ‘యర్రా’ కుటుంబం: తమ్మినేని వీరభద్రం**

సీపీఐ (ఎం) అంటేనే ‘యర్రా’ కుటుంబం.. ‘యర్రా’ కుటుంబం అంటేనే అంటేనే సీపీఐ (ఎం) అనే రీతిలో ఆ కుటుంబం పార్టీతో పెనవేసుకుందని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. దేశాన్ని మతోన్మాద ప్రభావం నుంచి రక్షించాలని.. ఆలిండియా మహాసభ దిశా నిర్దేశం చేసిందన్నారు. వామపక్షాలను బలోపేతం చేయటం ద్వారానే అది నెరవేరుతుందని భావిస్తున్న దశలో శ్రీకాంత్ లాంటి పోరాటయోధుడు మన నుంచి దూరం కావడం బాధాకరమన్నారు. మతోన్మాదంపై మహాసభ తీర్మానంపై చర్చల్లోనూ శ్రీకాంత్ పాల్గొన్నారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమంపై తాత్కాలికంగా ఆకర్షణ తగ్గుతున్న ప్రస్తుత తరుణంలో కర్తవ్యాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇలాంటి సమయంలో మహాసభల డెలిగేట్‌గా హాజరై చనిపోయిన శ్రీకాంత్ స్ఫూర్తితో కర్తవ్యాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరముందన్నారు. శ్రీకాంత్‌తో పాటు ఆయన భార్య యర్రా సుకన్య, పిల్లలు కుటుంబం అంతా పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.



**శ్రామిక వర్గాల రాజ్యస్థాపన శ్రీకాంత్ లక్ష్యం: జాన్ వెస్లీ**

శ్రామికవర్గాల రాజ్యస్థాపనకు పనిచేసిన నేత యర్రా శ్రీకాంత్ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. అన్ని వర్గాల కోసం పనిచేసిన నాయకుడు అటువంటి మరణం తీరని లోటని చెప్పారు. తమతో పాటు మహాసభలకు వచ్చి ప్రతినిధుల సమావేశంలో పార్టీ పెంపు కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలో సూచించి చేతిలో చెయ్యేసి మాట్లాడిన శ్రీకాంత్ గంటల వ్యవధిలోనే చనిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. శ్రీకాంత్ మరణం పార్టీకి తీరని లోటని, ఆయన మృతికి సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ తరఫున సంతాపం ప్రకటించారు.

**పెద్దన్నలాగా భావించాం: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

యర్రా శ్రీకాంత్ అన్నను పెద్దన్నలాగా భావించామని, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. అటువంటి నేతను కోల్పోవడం బాధాకరమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం గొప్ప నాయకుణ్ణి కోల్పోయిందని అన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. సీపీఐ(ఎం) పార్టీ సైతం 4 రోజులుగా ఆయన కుటుంబాన్ని అంటిపెట్టుకొని మనోధ్కైర్యం కల్పిస్తున్నదని చెప్పారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**ఉద్యమ సైనికునిలా పనిచేశారు : ఎం.సాయిబాబు**

శ్రీకాంత్‌తో తనకున్న జ్ఞాపకాలు మర్చిపోలేనివని సీపీఐ (ఎం) కేంద్ర కమిటి సభ్యులు ఎం.సాయిబాబు అన్నారు. ఎవరు ఏది అడిగినా కాదనలేని మనస్తత్వం శ్రీకాంత్‌దన్నారు. ఉద్యమ సైనికునిలా ఆయన పనిచేశారని చెప్పారు. కుటుంబం అంతా పార్టీకి అనుబంధంగా ఆప్యాయంగా ఉండేవారని చెప్పారు. ప్రతీ కార్మిక ప్రాంతాన్ని తనకు పరిచయం చేసింది శ్రీకాంతేనని, ఆయనతో ఉన్న జ్ఞాపకాలు చెరిగిపోలేనివని అన్నారు. సీఐటయూ జాతీయ కమిటీ తరఫున విప్లవ జోహార్లు అర్పించారు.

**సొంత అన్నను కలిసినట్లే ఉండేది : బి.వెంకట్**

శ్రీకాంత్‌ను కలిస్తే సొంత అన్నను కలిసినట్లే ఉండేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ స్పష్టం చేశారు. శ్రీకాంత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎస్.ఎఫ్.ఐ. నుంచి తనకు ఆయనతో మంచి సంబంధాలుండేవని చెప్పారు. సిద్ధారెడ్డి కాలేజీని ఎస్.ఎఫ్.ఐ. కేంద్రంగా మలచడంలో శ్రీకాంత్ కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.



**శ్రీకాంత్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్ళడమే కర్తవ్యం: వై.వెంకటేశ్వరరావు**

ఉద్యమ విశిష్టత ఉన్న ఖమ్మం నగరంలో యర్రా కుటుంబం వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్ళడమే మన కర్తవ్యమని సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తండ్రి వారసత్వాన్ని నిలబెడుతూ జీవితకాలం కమ్యూనిస్టుగా నిలబడటం, తన కుటుంబం మొత్తాన్ని పార్టీలోకి తీసుకువచ్చిన శ్రీకాంత్‌కు విప్లవ జోహార్లు తెలిపారు. కమ్యూనిస్టు కుటుంబంలో మహిళల పాత్ర చాలా కీలకమని శ్రీకాంత్ కుటుంబం మొత్తం పార్టీలో కొనసాగేలా శ్రీకాంత్‌కు తోడ్పడిన ఆయన సతీమణి యర్రా సుకన్య విప్లవాభినందనలు తెలిపారు.

**కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు శ్రీకాంత్ : మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

వామపక్ష భావాలున్న కమిట్‌మెంట్ నాయకుడు యర్రా శ్రీకాంత్ అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాళి అర్పించారు. మాంట్‌ఫోర్ట్ హైస్కూల్‌లో విద్యార్థి దశలో తాను ఉన్నప్పటి నుంచీ శ్రీకాంత్‌తో తనకు పరిచయముందని అన్నారు. త్రీటౌన్ పరిరక్షణ సమితి ఏర్పాటుచేసి, ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్డారని తెలిపారు. కార్మికుల కోసం పనిచేసిన కార్మిక నాయకుడు శ్రీకాంత్ అని స్పష్టం చేశారు. పార్టీలు వేరైనా సోదర భావంతో పలకరించుకోవటం, ఆప్యాయంగా మాట్లాడటం చేసేవారమని గుర్తు చేసుకున్నారు. శ్రీకాంత్ మరణం వామపక్ష, ప్రగతిశీల భావాలున్న ప్రతి ఒక్కరికీ తీరని లోటని అన్నారు.

**ఎర్ర జెండా ముద్దుబిడ్డ శ్రీకాంత్ : జూలకంటి రంగారెడ్డి**

ఎర్ర జెండా ముద్దు బిడ్డ శ్రీకాంత్.. మహాసభలకు ప్రతినిధిగా వచ్చి మా మధ్యలో ఉండి ఇప్పుడు లేకపోవడం బాధాకరమన్నారు. అపోలో హాస్పిటల్‌లో చేర్పించి వైద్యపరంగా ఎంత ప్రయత్నం చేసినా ఆరోగ్యం సహకరించకపోవడంతో శ్రీకాంత్ మన నుండి వీడిపోయారని అన్నారు. అనేక అంశాలు తనతో చర్చించేవాడని గుర్తు చేసుకున్నారు. శ్రీకాంత్ త్యాగాలు మరువలేనివని ఆయన మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని, ఆయన చూపిన మార్గంలో పయనించాలని సూచించారు.

**ప్రజా పోరాటయోధుడు : పోతినేని సుదర్శన్‌రావు**

ప్రజా పోరాటయోధుడు, విప్లవ నాయకుడు శ్రీకాంత్ మరణం సీపీఐ (ఎం) పార్టీకే కాదు, ప్రజా ఉద్యమాలకూ తీరని లోటని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పేర్కొన్నారు. 31వ తేదీన తమతోపాటు ఆలిండియా మహాసభలకు మధురై బయలుదేరిన శ్రీకాంత్.. 2, 3, 4 తేదీలలో ఆరోగ్యంగా ఉండి మహాసభల్లో చర్చల్లో పాల్గొన్నారనీ, వచ్చే జాతీయ మహాసభలు ఖమ్మంలో నిర్వహించేలా చూడండి అని తమతో అన్నట్లు చెప్పారు. ఎంతో ఉల్లాసంగా ఉన్న ఆయన ఆకస్మికంగా అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. 4వ తేదీ రాత్రి వాంతులు అవ్వడంతో అపోలో ఆసుపత్రిలో చేర్పించామన్నారు. ఈసీజీ తీసి ఖమ్మంలోని కార్డియాలజిస్ట్ డాక్టర్ పొన్నం సుబ్బారావు గారికి వాట్సాప్ చేశామన్నారు. గంట తర్వాత ఈసీజీ బాగుందని డాక్టర్లు చెప్పారని తెలిపారు. స్టంట్ లోపలే బ్లడ్ క్లాట్ అయిందని డాక్టర్లు తెలిపారని అన్నారు. ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భార్య సుకన్యకు ఫోన్ చేసి చెప్పామన్నారు. 24 గంటలు డాక్టర్ల అబ్జర్వేషన్‌లోనే ఉంచామన్నారు. ఆ సమయంలోనే తమ్మినేని, జాన్ వెస్లీ, వీరయ్య ఆసుపత్రికి వచ్చి శ్రీకాంత్‌తో మాట్లాడారని గుర్తు చేసుకున్నారు. క్యాథ్ ల్యాబ్‌లోకి వెళ్ళేటప్పుడు కుమారుడు జ్ఞానేష్, భార్య సుకన్యతోనూ శ్రీకాంత్ మాట్లాడినట్లు చెప్పారు. తనకేం కాదని.. ధ్కైర్యంగా ఉండమని చెప్పిన శ్రీకాంత్ మనందర్ని వీడిపోవడం బాధాకరమని ఆవేదన వెలిబుచ్చారు.

**క్రమశిక్షణ కలిగిన నాయకుడు : బాగం హేమంతరావు**

సైద్ధాంతిక అవగాహన, క్రమశిక్షణ కలిగిన నాయకుడు శ్రీకాంత్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. రాజకీయ విలువలు దిగజారుతున్న స్థితిలో కమ్యూనిస్టుగా శ్రీకాంత్ జీవితాంతం కొనసాగారని తెలిపారు. అసంఘటితరంగ కార్మికులకు ఆరాధ్యుడిగా ఉన్నారని, కార్మికవర్గంతో మమేకమై ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. సీపీఐ తరఫున విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సంతాప సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్, ప్రభాకర్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, మచ్చా వెంకటేశ్వర్లు, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.జె.రమేష్, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, రాష్ట్ర నాయకురాలు ర%ఖ%్లన్సీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి పద్మ, మాదాపూర్ డీఎస్పీ, శ్రీకాంత్ చిన్ననాటి మిత్రుడు పద్మనాభుల శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి మెంతుల శ్రీశైలం, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ హన్మంతరావు, తల్లాడ రమేష్, ఆత్మ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, పార్టీ సీనియర్ నాయకులు పి.సోమయ్య, బుగ్గవీటి సరళ, ఎం.సుబ్బారావు, శ్రీకాంత్ మిత్రులు కె.హిమబిందు, గోళ్ళపాడు మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, పారా నాగేశ్వరరావు, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్, డీజిల్,పెట్రోల్ ధరలు తగ్గించాలి




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రగశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారు బుధవారం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ రేట్లు తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఐదవ డివిజన్లో యూపీహెచ్ కాలనీలో నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి పైన అమరయ్య హోటల్ దగ్గర కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం శిరోమణి పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా ఉన్నాయని పేద ప్రజలకు వినాశకరమైన చర్యలు చేపడుతున్నటువంటి స్థితి ఉన్నదని ఇప్పటికే అనేకసార్లు డీజిల్ పెట్రోల్ గ్యాస్ రేట్లు కేంద్ర ప్రభుత్వం పెంచిన పరిస్థితి ఉన్నది వీటి ప్రభావం వల్ల నిత్యాసర వస్తువు ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నటువంటి పరిస్థితి ఉన్నది ఇప్పటికే మంచి నూనె కందిపప్పు ఇతర నిత్యావసర సరుకులు ఆకాశాన్ని అంటుతున్నవి కూరగాయల రేట్లు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి దీనివల్ల పేదల బతుకులు చింద్రం అవుతున్న పరిస్థితి ఉన్నది కార్పొరేటు పెట్టుబడిదారి వర్గానికి ఇచ్చినటువంటి రుణాలను రద్దు చేస్తున్నారు తప్ప ప్రజలకు నిత్యవసర వస్తువులు తగ్గించే పరిస్థితి లేదు పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేటు అధికారంలోకి వచ్చినప్పటి నుండి తగ్గించేది లేదు కానీ రోజురోజుకు రేట్లు పెరుగుతున్నాయి తప్ప తగ్గించే పరిస్థితి లేదు. వీటి ప్రభావం వల్ల కార్మికులు గాని ప్రజలు గాని నిత్యం పనులకు వెళ్లేటప్పుడు టూ వీలర్స్ గాని ఆటోలు కానీ బస్సులపై ఆధారపడి ప్రయాణం చేస్తున్న పరిస్థితి ఉన్నది దీనివల్ల వారు ప్రయాణించే చార్జీలు పెరుగుతున్న పరిస్థితుల ఉన్నది కుటుంబం గడప పరిస్థితి కూడా లేదు ఇప్పటికైనా కేంద్రంలో ఉన్నటువంటి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా అనుసరిస్తున్న చర్యలను రద్దు చేసుకొని ప్రజలకు ఉపయోగపడే చర్యలను చేపట్టాలని తక్షణమే పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ రేటు తగ్గించి ప్రజలకు ఉపయోగపడే విధంగా తమ చర్యలు ఉండాలని లేనియెడలో భవిష్యత్తులో సిపిఎంఎల్ మాస్ లేని పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుంది. ఈ దిష్టిబొమ్మ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కే శ్రీనివాసు డివిజన్ నాయకులు ఇమ్మడి వెంకటేశ్వర్లు మరియు జే లెనిన్ బుల్లి కొమరయ్య ఐతన బోయిన వెంకన్న బొమ్మ కంటి రమేష్ మరియు టియుసిఐ నాయకులు నాచబోయిన శ్రీను వీరయ్య వెంకన్న పావురాల ఐలయ్య తదితరులు పాల్గొన్నార.

# నేషనల్ హైవే పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**భూసేకరణ సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతం చేయాలి**

**సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ సమస్యలు పరిష్కరించాలి**

**నేషనల్ హైవే, మున్నేరు రిటైనింగ్ వాల్, కిష్టారం గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నేషనల్ హైవే పనులు ఎలాంటి అడ్డంకులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి నేషనల్ హైవే, మున్నేరు రిటైనింగ్ వాల్, కిష్టారం గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ హైవే ప్రాజెక్టుల పూర్తికి కావాల్సిన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల వారిగా సమస్యలు, పెండింగ్ భూసేకరణ, పనుల అడ్డగింత ఎక్కడైనా జరుగుతున్నది అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ జరిగిన చోట పంటలు ఉంటే, పంట కోతల వరకు అగాలన్నారు. ఆర్బిటిషన్ పెట్టి, సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం ప్రభుత్వ భూమి, ప్రయివేటు భూ యజమానులు భూసేకరణకు అంగీకరించిన చోట పనులు చేపట్టి వేగంగా పూర్తిచేయాలన్నారు. భూనిర్వాసితులకు కేటాయించిన భూమి వద్ద లే అవుట్ బోర్డులు పెట్టి, ఏర్పాటుచేయనున్న వసతుల గురించి తెలియజేయాలన్నారు. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. జనావాసాల దగ్గరలో ఉన్న రిటైనింగ్ వాల్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. టైం బాండ్ పెట్టుకొని, పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగరేణి ప్రభావిత కిష్టారం గ్రామ సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్లాంటేషన్, స్ప్రెయింగ్ తదితర పనులు పూర్తిచేయాలన్నారు. పర్యావరణ రక్షణ చర్యలు చేపట్టి, ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, సింగరేణి జీఎం శాలం రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్ లాల్బీ కి ఆర్థిక సహాయం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :** సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల లో స్కావెంజర్ గా పని చేస్తున్న లాల్బీ ఇటీవల రోడ్డు ప్రమాదం కు గురైంది. ఈ మేరకు టీపీటీఎఫ్ కమిటి ఆధ్వర్యంలో బుధవారం ఆర్ధిక సహాయం అందించారు. స్థానిక పాఠశాలలో కమిటీ ప్రతినిధులు బాధితు రాలి కుటుంబ సభ్యులకు రూ.15,500 నగదు ను మండల విద్యాశాఖా ధికారి బీ.చలపతిరావు చేతుల మీదుగా అందించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు, మండల ప్రధాన కార్యదర్శి రామారావు, గోవిందరావు, భాగ్యలక్ష్మి, చీనా, నాగేశ్వరరావు, వీరబాబు, సుజాత, పాఠ శాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు ఫణికుమారి పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్స్ సమ్మె నోటీసు అందజేత

## 19 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నాం




**నేలకొండపల్లి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** పంచాయతీ వర్కర్స్ ఎంపీడీఓ యం.యర్రయ్యకు బుధవారం సమ్మె నోటీసు ను అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రహిము తుల్లా మాట్లాడారు. ప్రభుత్వం పంచాయతీ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యం వహి స్తుందని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. తమ సమస్యల పట్ల ప్రభు త్వం తీరు మారకుంటే ఈ నెల 19 నుంచి నిరవధిక సమ్మె చేపడుతు న్నట్లు హెచ్చరించారు. మల్టీఫర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం వేతనాలు రూ.18, వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీటు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వాచేపల్లి అనిత, నాగరాజు, షేక్ సైదు లు, వీరబాబు, పి.బాబు చంద్రయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులలో నెలకొన్న లోపాలను సరి చేయాలి

**కొత్త రేషన్ కార్డులు రాక లబ్ధిదారుల అవస్థలు**

**సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి**



**నేలకొండపల్లి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం పేదలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కోసం చేపట్టిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదులో జరిగిన లోపాలను తక్షణమే సరి చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. దశాబ్ద కాలానికి పైగా రేషన్ కార్డు లేక పెద్ద కుటుంబాల నుండి చిన్న కుటుంబాలుగా ఏర్పడిన అనేకమంది అర్హత కలిగిన లబ్ధిదారులు ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నార న్నారు. దరఖాస్తుల ఆన్లైన్ నమోదులో సంబంధిత అధికారులు, సిబ్బంది చేసిన పొరపాటు వల్ల నూతన రేషన్ కార్డుల ప్రక్రియ తప్పుల తడకగా మారిందన్నారు. మం డల వ్యాప్తంగా ఉన్న 41 రేషన్ షాపు లకు గాను 18 రేషన్ షాపులు మాత్ర మే స్థానిక ఆర్ఐ లకు ఇచ్చిన ఫోన్ ద్వారా యాప్ లో లాగిన్ అవుతున్నా యని ఇంకా 23 షాపులు లాగిన్ అవ్వా ల్సి ఉందన్నారు. లాగిన్ అయిన షాపు లలో కూడా అనేక తప్పులు దొరల డంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నా రన్నారు. నూతనంగా వచ్చిన రేషన్ కార్డులో భార్య భర్తల పేర్లు మాత్రమే ఉండి వారి పిల్లల పేర్లు యజ మాని తల్లిదండ్రుల కార్డులలో రావడం అధికారుల వైఫ ల్యానికి అద్దం పడుతుందన్నారు. కొత్తగా వచ్చిన రేషన్ కార్డులో తప్పులు దొర్లడంతో తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయో లేదోనని లబ్ధిదారులు తీవ్ర ఆందో ళన వ్యక్తం చేస్తున్నారన్నారు. పదేళ్లకు పైగా ప్రభుత్వం నుండి ఎటువంటి సంక్షేమ పథకాలు నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడ్డామని నేడు అధికారులు, సిబ్బంది వైఫల్యంతో రేషన్ కార్డులో నెలకొన్న తప్పులు వల్ల కూడా అవస్థలు పడాల్సి వస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందేలా చూడాలని, రేషన్ కార్డులలో మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఎటువంటి తప్పులు లేకుండా సరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రోటరీ క్లబ్ కు అవసరమైన తోడ్పాటు అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్, ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్, ట్రస్టు ద్వారా అందించే సేవలను చైర్మన్ మల్లాది వాసుదేవ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. రోటరీ కమ్యూనిటీ సెంటర్ లోని ఖమ్మం రోటరీ క్లబ్ - రోటరీ ఆర్టిఫిషియల్ లింబ్ సెంటర్ ద్వారా వికలాంగులకు కృత్రిమ పాదాలను జైపూర్ టెక్నాలజీ తో గత 15 సంవత్సరాలుగా ఉచితంగా అందిస్తున్నామని, నిరంతరం సాగుతున్న ఈ సేవా స్రవంతి వేలాది జీవితాల్లో వెలుగు నింపుతున్నదని, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఉచితంగా సేవలందిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అలింకో సంస్థ ద్వారా క్యాంపు ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అలింకో సంస్థతో సమన్వయం చేసుకునే అవకాశాలు పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఖమ్మం రోటరీ ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోటరీ ఆరోగ్య సేవా కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య సేవా కేంద్రం ప్రారంభం అనంతరం అందించే ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల రిపోర్టులు హెల్త్ ప్రొఫైల్ లో నమోదు అయ్యేలా చూడాలని,



ఇక్కడి సేవా కేంద్రం ద్వార అందించే సేవలపై ప్రచారం నిర్వహించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో అవసరమైన సహకారం అందిస్తామని, రాబోయే 10 రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలలో నుంచి ఎటువంటి సహాయం అందించే ఆస్కారం ఉందో పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు ఎన్. రవీంద్రనాథ్, దొడ్డపనేని సాంబశివ రావు, కాళ్ళ పాపారావు, పసుమర్తి రంగా రావు, వల్లభనేని రామారావు, ఏజి భూషణ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**కూసుమంచి, మార్చి 9 (ప్రజా జ్యోతి)** వాసవి క్లబ్బులు ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ ఆఫీసర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాసవి యూత్ క్లబ్ నకరికంటి జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చూపించుకునేందుకు వచ్చే మండల ప్రజల దాహాన్ని తీర్చడానికి వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. చలివేంద్రం నిర్వహణలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొత్తూరు కిషోర్, రీజియన్ చైర్ పర్సన్ కొత్త రమేష్, డిస్టిక్ ఇంచార్జ ఆఫీసర్ అర్వపల్లి రామక్రిష్ణ, రీజియన్ సెక్రటరీ బోనగిరి యుగంధర్, జోర్ చైర్ పర్సన్ కందిబండ వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ పెద్దలు అర్వపల్లి సత్యనారాయణ,



వాసవి క్లబ్ అధ్యక్షులు నకరికంటి జనార్ధన్, కార్యదర్శి బౌవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కోశాధికారి గుడిపాటి రామ్మూర్తి, వైద్యాధికారి సాయికుమార్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో జై బాపు జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ

**కూసుమంచి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కూసుమంచి చౌరస్తా వరకు జై భీమ్, జై బాపు,జై సంవిధాన్ అను పేరుతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం అంబేద్కర్ ను అవమానిస్తుందని, దేశంలోనే విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు.అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ,సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ లను బిజెపి, ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు..పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరియు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు.. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి



తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో.... మండలాధ్యక్షుడు మట్టె గురవయ్య, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ బీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, జిల్లా నాయకులు మంకెన వాసు,బండారుపల్లి శ్రీనివాస్,బెల్లంకొండ శరత్,దామోదర్ రెడ్డి, పెంద్ర అంజయ్య, మహమ్మద్ రఫీ, జర్పుల శ్రీనివాస్, అంబాల లింగయ్య, గుండా భూపాల్ రెడ్డి, ముద్ర బోయిన సత్యనారాయణ,బయ్యు వినయ్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఆన్లైన్ మొబైల్ యాప్ ద్వారా లైన్ క్లియరెన్స్ అవగాహన సదస్సు




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** బుధవారం స్థానిక ఖమ్మం సర్కిల్, ఖమ్మంలో రూరల్ డివిజన్, ఏదిలాపురం సబ్ డివిజన్ పరిధిలోని ఓ ఎం సిబ్బంది,ఏఈలు, సబ్ ఇంజనీర్స్ కలిపి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఆన్లైన్ మొబైల్ యాప్ ద్వారా లైన్ క్లియరెన్స్ తీసుకునే విధానం మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి సదస్సును షేక్.రజియా బేగం, ఎ ఈ టెక్నికల్ మరియు కె నాగేశ్వరరావు మాస్టర్ ట్రైనర్ సిబ్బంది అందరికీ అవగాహన కల్పిస్తూ వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఈ సదస్సుకు సిహెచ్ నాగేశ్వరావు డి ఈ ఖమ్మ రూరల్, బి.రామకృష్ణ ఏ డి ఈ ఏదులాపురం, ఏఈలు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇట్టి సదస్సు లో మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో లైన్ క్లియరెన్స్ తీసుకునే విధానాన్ని సిబ్బంది అందరికీ తెలియజేశారు. ఈ ఆన్లైన్లో ఎల్సి తీసుకోవడం వలన యాక్సిడెంట్లు జరగకుండా ఉండేందుకు తోడ్పడుతుందని డి ఈ వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ డి ఇ నాగేశ్వరావు ఏడిఈ రామకృష్ణ ఏ ఈ ప్రభాకర్ రావు,రామారావు, విన్నెల, భాస్కర్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ఖమ్మంలోని ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** అనుమానాస్పద పరిస్థితుల్లో మరణానికి గల కారణాలను తెలుసుకోవడం నేర పరిశోధనలో అత్యంత కీలకమని, ఇటువంటి సమయంలో ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక జూబ్లిపురలోని పాత జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ భవనంలో ఉన్న ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ పని తీరును సైంటిఫిక్ అధికారిణి డా. వి. నాగలక్ష్మీ, జిల్లా కలెక్టర్ కు పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాల ద్వారా ఫోక్సో, మహిళలపై నేరాలు, ఇతర నేరాల కేసులలో అవసరమైన ఆధారాలు సులభంగా పరిరక్షించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఆడియో, వీడియో సరిగ్గా ఉందా లేదా వంటి అంశాలు కూడా ఫోరెన్సిక్ నివేదికలో బయటపడతాయని, సాంకేతిక ఆధారాలతో కేసులు పరిష్కరించేందుకు ఫోరెన్సిక్ నివేదికలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. అనంతరం నిరుపయోగంగా ఉన్న జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ అదనపు భవనాన్ని పరిశీలించి మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తీసుకొని రావాలని, మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అదనపు పౌరసంబంధాల అధికారి అయూబ్ ఖాన్, సైంటిఫిక్ అధికారి కే. సుధాకర్, ఏ.ఓ. నరసింహా, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## ఎంపీ రఘురాంరెడ్డిచే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న యాకూబ్ పాషా



**తల్లాడ, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి న్యూస్) :** లిఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి చేతులమీదుగా బుధవారం తల్లాడ మండలానికి చెందిన ఇరువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన ఇరువురు మహిళలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు రావడంతో కాంగ్రెస్ పార్టీ తల్లాడ ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎంపీ అందించారు. ఈ సందర్భంగా ఎంపీతో పాషా కొద్దిసేపు మాట్లాడారు. రాజీవ్ వికాసంకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. దీంతో స్పందించిన ఎంపీ అర్హులైన అందరికీ నిబంధనల ప్రకారం అందిస్తామని పేర్కొన్నారు. దీంతో ఎంపీకి పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రూ. 41.50 లక్షల గంజాయి కాల్చివేత



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి):** ఖమ్మం జి ల్లాలోని ఐదు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో పట్టుబ డిన 83 కిలోల గంజాయిని బుధవారం కాల్చివేశారు. ఖమ్మం, ఖమ్మం2, సత్తుపల్లి, మధిర, నేలకొండపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 32 కేసుల్లో పట్టుబ డిన 83 కిలోల గంజాయిని కాల్చివేయాలని డిస్పోజల్ అధికారి, ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఇచ్చిన అదేశాల ఇచ్చారు. ఈ మేరకుఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌లు ఖమ్మం జి ల్లాలోని తల్లేడ మండలం గోపాల్‌పేట్‌లో ప్రభు త్వ ఆమోదం పొందిన ఏ డబ్ల్యు ఎం ప్రైవేట్ లిటెడ్ కంపెనీలు గంజాయిని కాల్చి వేశారు. కాల్చివేసిన గంజాయి విలువ రూ. 41.50 లక్షలు ఉంటుందని అధికారులు అంచనాలు వేశారు.

## పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి మృతి

### అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు

### నివాళులర్పించిన ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** స్థానిక పోలీస్ శాఖలో 9 ఏళ్లుగా పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి (ఫిమేల్ డాగ్) అనారోగ్యంతో మృతి చెందడంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు పోలీస్ అధికారులు అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు...పలికారు. ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో లబ్రాడార్ రిట్రీవర్ సంతతికి చెందిన తొమ్మిది ఏళ్ల యామి (జాగిలం) బుధవారం ఉదయం చనిపోగా.. పోలీస్ అధికారు లు,జాగిలం హ్యాండ్లర్ సురేష్ తో కలిసి ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఏసిపి నర్సయ్య జాగిలంపై పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. వీఐపీలు, వీవీఐపీలు సందర్శించినప్పుడు స్నిపర్, బాంబులు, మందుపాత్రలు గుర్తించడంలో జాగిలం యామి చాకచక్యంగా వ్యవహరించదని గుర్తుచేశారు. 2016లో యామి తన హ్యాండ్లర్ సురేష్ తో పాటు ఎనిమిది నెలల పాటు ప్రత్యేకంగా ఐఐటీఏ మెయినాబాద్‌లో ట్రెయినింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకొని జిల్లాకు వచ్చిందని, అప్పటి నుంచి సేవలందించిందని కొనియాడారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సురేష్,అప్పలనాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి

**కూసుమంచి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** భారతదేశంలో ప్రజలందరికి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, అలాంటి కాంగ్రెస్ పార్టీ పై, సీనియర్ నాయకులపై బీజేపీ నాయకులు అసత్యప్రచారం చేస్తున్నారని, ఇలాంటి దుష్ప్రచారాన్ని యావత్తు పార్టీ శ్రేణులందరు ముక్తకంఠంతో ఖండించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి, మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం, అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు, గ్రామ స్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని, అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు




ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. జై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని, ఈ సందర్భంగా తెలియజేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంబంధిత సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయం నుండి కూసుమంచి మండల కేంద్ర కూడలిలో గల డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్,దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారి విగ్రహాలకు పులామాల వేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టే గురవయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హఫీజ్ ఉద్దీన్, జొన్నలగడ్డ రవికుమార్, మంకెన వాసు, మాదాసు ఉపేంద్ర రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, నాయకులు పెంద్ర అంజయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, బెల్లంకొండ శరత్, వడిత్య సెట్రం నాయక్, భూక్యా సురేష్ నాయక్, కేశవ రెడ్డి, బారీ వీరభద్రం, గుండా భూపాల్ రెడ్డి, బండారుపల్లి శ్రీనివాసరావు, బెల్లి శ్రీశైలం, అర్వపల్లి జనార్ధన్, మందా విష్ణు అయిత గాని నాగేశ్వరరావు, ముద్రబోయిన సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మార్పు సివిల్ సర్వీసెస్‌తో సాధ్యం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి** సమాజంలో మనం కోరుకున్న మార్పు మనతోనే సాధ్యమవుతుందని, సివిల్ సర్వీసెస్ ద్వారా మరింత మెరుగ్గా సమాజం మార్పు సాధ్యం చేయవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో అభిరామ్ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై యువతకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పబ్లిక్ సర్వీస్ లో పని చేయాలనే ఆలోచనతో సివిల్స్ వంటి ఉన్నతమైన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మన లక్ష్యాలు, ఆదర్శాలు, ఎవరి కోసం పనిచేయాలని ఈ ఫీల్డ్ ఎంచుకున్నాం వంటి అంశాలను మర్చిపోవద్దని తెలిపారు. మనం ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులు ఇతరులు ఎదుర్కోకుండా సమాజంలో పది మందికి సహాయం చేసే అవకాశం పబ్లిక్ సర్వీస్ ఉద్యోగులకు అందుతుందని, ఏ రంగంలో లేని సంతృప్తి ఇక్కడ మనకు దొరుకుతుందని అన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే మన మేధాశక్తి కన్నా పట్టుదల, ధైర్యం చాలా అవసరమని, ఒకసారి విఫలమైనప్పటికీ ధైర్యంగా మరోసారి ప్రయత్నించాలని కలెక్టర్ తెలిపారు. మన సొంత కారణాలు మాత్రమే మనం విఫలమైనప్పుడు మరోసారి ప్రయత్నించేందుకు అవసరమైన ధైర్యం అందిస్తాయి అని అన్నారు. సమాజంలో మనం కోరుకున్న మార్పు మనతో సాధ్యం అవుతుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కూడా పోరాడిన తర్వాత మాత్రమే సాధ్యమైందని అన్నారు. మనకు కావాల్సిన మార్పు చేతలతోనే సాధ్యమవుతుందని, మాటలతో సాధ్యం కాదని అన్నారు. మార్పు తీసుకుని వచ్చేందుకు సివిల్ సర్వీసెస్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. సివిల్స్ సర్వీస్ లో పోస్టింగ్ వచ్చిన తర్వాత 10 మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తేనే మన జీవితానికి ఒక సంతృప్తి లభిస్తుందని అన్నారు. 35 సంవత్సరాల పాటు మనకు జీవితంలో పని చేసే అవకాశం లభిస్తుందని, దీనిని బాగా వినియోగిస్తే మనం ఆశించిన లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. యవ్వనంలో ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వృధా చేసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. దేశానికి ధైర్యం, నిజాయితీ గల అధికారులు అవసరమని, ఇక్కడ విద్యార్థులంతా దేశానికి గొప్ప సేవలు చేసే అధికారులుగా పని చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం గ్రూప్ 1 పోటీ పరీక్షలో ర్యాంకర్లకు మెమంటోలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ వి. అభిరామ్, డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఖమ్మం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పి సీ సీ సభ్యులు మొహమ్మద్ జావేద్ కలిసి ఖమ్మం సంజీవ్ రెడీ భవనంలో ఎన్ ఎస్ యు ఐ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ వేగినేటి ఉదయ్ మరియు ఖమ్మం నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్ వర్ధన్ మాట్లాడుతూ,ఎన్ ఎస్ యు ఐ 55 ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం, సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది. ఆ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువతగా సమాజంలో మార్పు తీసుకురావాలి," అన్నారు. అలాగే, విద్యా రంగంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడూ ముందువుంది, నిరుద్యోగ సమస్య, ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం కొనసాగుతుందని హరీష్ వర్ధన్ ముదిరాజ్ తెలిపారు. %చీూఖ×% ఒక్క రాజకీయ వేదిక కాదు, ఇది ప్రతి విద్యార్థి కోసం ఉన్న న్యాయ పోరాట వేదిక," అని ఆయన



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ నాయకులు పజాల్, టౌన్ నాయకులు గణేష్, త్రినేశ్, యశ్వంత్, రఫీ, పందు పతదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సింగరేణి కాలరీస్ క్వార్టర్స్ లో భారీ చోరీ

### అర్ధరాత్రి ఆరు ఇళ్లు లో సూమారు రూ.49. లక్షల 20 వేలు బంగారం,రూ 57. వేల వెండి, రూ 2. లక్షల నగదు చోరీ

### కల్లూరు ఏసిపి ఏ రఘు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎస్సై రఘు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు



**సత్తుపల్లి, ఏప్రియల్9(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి సింగరేణి కాలరీస్ 6ఇళ్లలో అర్ధరాత్రి భారీ చోరీ కి పాల్పడిన సంఘటన పట్టణం సింగరేణి కాలరీస్ క్వార్టర్స్ లో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సింగరేణి ఉద్యోగు బాధ్యులు, పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం. సత్తుపల్లి పట్టణ శివారు లో సింగరేణి కాలరీస్ ఉద్యోగులు సదుపాయం నిమిత్తం నిర్మించిన పి వి ఎన్ రావు సెంటినరీ కాలనీ లో మంగళవారం అర్ధరాత్రి 1 గంట నుంచి 3 గంటల సమయంలో ముసుగు ధరించి దొంగలు వెనక వైపు నుంచి క్వార్టర్స్ లోకి ప్రవేశించి తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని 6 ఇళ్లు తాళాలు పగలగొట్టి లోపలకు ప్రవేశించి భారీ చోరీకి పాల్పడ్డారు జి. రాజశేఖర్ క్వార్టర్స్ లో 400 గ్రాముల బంగారం 100. గ్రాముల వెండి,సుకురు ప్లాట్ లక్ష రూపాయల నగదు, సుందరం ప్లాట్లు 100 గ్రాముల గోల్డ్, పొట్టి కిరణ్ ప్లాట్ లో 60 గ్రాముల గోల్డ్ 100 గ్రాముల వెండి, విజయ్ కుమార్ ప్లాట్లు 20 గ్రాముల బంగారం 300గ్రాముల వెండి, ఈ సంఘటన లో సుమారు రూ 51.80 లక్షల 80 వేల రూపాయలు సొత్తు చోరీ కి గురి అయింది. అందులో 80తులాల 49 లక్షల ఇరువై వేల బంగారం, 57 వేల విలువగల వెండి 2లక్ష రూపాయల నగదు చోరీకి గురి అయినట్లు అంచనా వేశారు. మరో ప్లాట్ రామ స్వామికి చెందిన ప్లాట్ లోకి ప్రవేశించగా అక్కడ ఏమీ లభించకపోవడంతో ప్లాట్ లో వస్తువులన్నీ చిందరవందరగా చేసి దొరికిన సొత్తు తో పరారయ్యారు.ఈ విషయం తెలిసిన కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు, పోలీసు బలగాలతో సంఘటన స్థలానికి చేరుకొని ఖమ్మం నుంచి క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ రప్పించి చోరీకి పాల్పడిన హంతకుల వేలిముద్రలు సేకరించి, క్వార్టర్స్ లో నమోదైన సీసీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించి చోరీకి పాల్పడిన ముగ్గురు వ్యక్తులుగా గుర్తించారు. స్థానిక ఎస్సై రఘు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సీనియర్ కార్యకర్తకు నివాళ్ళు అర్పించిన కాంగ్రెస్ నేతలు



**కూసుమంచి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రు సీతారాంరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుమారుడు చంద్రు వీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా మండలంలో పనిచేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టుసింగారం గ్రామం వెళ్ళి సీతారామ్ రెడ్డి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు ఓదార్చారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్‌హాఫిజుద్దీన్, పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, నెల్లూరి వీరభద్రం, చాట్ల పరుశురాం, ఆలేటి రాంబాబు, వాకా సుధారాణి, మునిగంటి రాములు, చాట్ల సత్యనారాయణ, గుండా భూపాల్ రెడ్డి, బెల్లంకొండ సాయికిరణ్, గుండా బుచ్చిరెడ్డి, గుండా లింగారెడ్డి, శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



**పెనుబల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి)** : వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, గత రెండేళ్ళుగా ఇ కుబేర్ లో పెండింగులో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేయాలని, 01.07.2023 నుండి అమలు చేయాల్సిన రెండవ పీఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం విఎం బంజర్ హైస్కూలులో జరిగిన టిఎస్ యుటిఎఫ్ కార్యకర్తల సమావేశంలో చావ రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సెలవులు ఎక్కువ అని ముఖ్యమంత్రి మాట్లాడటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఇతర ఉద్యోగులకు సంవత్సరానికి ముప్పై రోజులు సంపాదిత సెలవు ఇస్తారని, ఉపాధ్యాయులను వెకేషన్ డిపార్ట్మెంట్ గా ప్రకటించినందున సంవత్సరానికి ఆరురోజులు మాత్రమే సెలవులు ఇస్తారని, ఈ వాస్తవాన్ని తెలుసుసుకోకుండా చట్టసభల్లో ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించడం అవుతుందని అన్నారు. పెండింగ్ డిఎలు, పిఆర్సీ అడిగితే మొదటి తేదీన జీతాలు ఇవ్వలేమనడం పరోక్షంగా బెదిరించడమేనన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే శరణ్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సిపిఎస్, యుపిఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్, ప్రధాన కార్యదర్శి పి నాగేశ్వరరావు, ఎఫ్ డబ్లు ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వి వి రామారావు, మండల నాయకులు జి. వీరస్వామి, కొప్పుల శ్రీనివాస రావు, ఎన్.హెచ్.ప్రసాద్, వి. తిరుపతి రావు, కే నాగేశ్వరరావు, టి మురళీకృష్ణ, బి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ లో పాల్గొన్న మట్టా రాగమయి



**పెనుబల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండలం పెనుబల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో బుధవారం పెనుబల్లి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ లో సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి పెనుబల్లి హాస్పిటల్ ను పరిశీలించారు. పెనుబల్లి హాస్పిటల్ లో ల్యాబ్ మరియు ఎక్స్ రే రూమ్, ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్స్ ను పరిశీలించారు. పెనుబల్లి హాస్పిటల్ రికార్డ్స్ పరిశీలించి, హాస్పిటల్ డాక్టర్స్ మరియు సిబ్బంది తో హాస్పిటల్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పెనుబల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ గురించి కమిటీ సభ్యులు తో పలు సూచనలు, సలహాలు తెలుసుకున్నారు..మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ప్రస్తుత హాస్పిటల్ వివరాలు కమిటీకి తెలియజేసి, పెనుబల్లి ఆసుపత్రి లో గల సమస్యలు గురించి ఎమ్మెల్యే కు, డెవలప్మెంట్ కమిటీ కీ తెలియజేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పెనుబల్లి ఆసుపత్రి పరిసరాలలో ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చెయ్యలి అని, ఆసుపత్రి బిల్డింగ్ మీదవున్న చెట్లు తొలిగించాలి అని, ఆసుపత్రి చుట్టూ గోడ నిర్మించాలి అని, వాటర్ ట్యాంక్ ఏర్పాటు గురించి, వాటర్ ప్లాంట్ మరియు ఆసుపత్రి చుట్టూ సోలార్ లైట్స్ సెక్యూరిటీ సిబ్బంది మరియు ఆధునిక వైద్య పరికరాలు మరియు డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు, నూతన డాక్టర్స్ అవసరం గురించి కమిటీతో చర్చించి త్వరలో ఏర్పాటు చేసుకుందాం అని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో మండల తాసిల్దార్ ప్రతాప్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బుక్కా కృష్ణవేణి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్, హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది మరియు సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, పెనుబల్లి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు మరియు పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు

**కల్లూరు, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** నిర్లక్ష్యంగా ట్రాక్టర్ డ్రైవింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు.ఎస్సై హరిత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం పెద్దవరం గ్రామానికి చెందిన తూము కోటయ్య(74) ఇంటి నుండి చెన్నూరు కి కిరాణా సరుకుల నిమిత్తం టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ నడుపుతూ వెళుతుండగా రావికంపాడు రంగోడి కుంట చెరువు దగ్గరకు రాగా డ్రైవర్ ట్రాక్టర్(%టూ-04-ఖణ%-9005)ను నిర్లక్ష్యంగా వేగంగా నడుపుతూ ఎక్సెల్ ని ఢీకొనడంతో అతను ఎగిరి రోడ్డుపై పడి తల చాతి,ఇతర చోట్ల రక్తపు గాయాలవగా కుమారుడు కల్లూరు ప్రైవేట్ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స జరుగుతుండగానే రాత్రి మరణించాడని కుమారుడు తూము రమేష్ ఫిర్యాదు మేరకు రావికంపాడుకి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ వడ్లమూడి వేణు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మండలంలోని వివిధ గ్రామాలలో రేషన్ కార్డు సర్వే

### కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డ్ చేర్పుల దరఖాస్తులు పరిశీలన



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి :** కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులోని మార్పులు, చేర్పులు సర్వే మండలంలోని వివిధ గ్రామాలలో ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రజా పాలన, గ్రామసభలు, ప్రజావాణి కార్యక్రమాలలో ప్రజలు రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు తీసుకోవడంతో వివరాలన్నీ తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్లాయి. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ జి సుధీర్ ఆదేశాల మేరకు తిరుమలాయపాలెం మండలంలోని రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు వారికి వచ్చిన డేటా ఆధారంగా మండల పరిధిలోని మేకల తండా, ఏలు వారిగూడెం, పిండిప్రోలు, తిరుమలాయపాలెం గ్రామాలలో ఇంటింటికి వెళ్తూ సర్వే చేస్తున్నారు. ఆదాయ స్థితిగతులు, గతంలో కార్డు ఉందా, ప్రత్యేకంగా కార్డు కావాలా, వారి ఆధార్ కార్డు వివరాలను నమోదు చేసుకుంటున్నారు. అర్హుల వివరాలను డీఎస్ఓ కార్యాలయానికి పంపిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు కార్డుల మంజూరు ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ 1 రేస్ వీరయ్య, లక్ష్మయ్య ఆర్ ఐ -2, జోష్ణ జూనియర్ అసిస్టెంట్, వెంకటేశ్వర్లు జూనియర్ అసిస్టెంట్, రాధిక జూనియర్ అసిస్టెంట్, శ్రీనివాస్ రికార్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో ఆడపిల్లలదే అగ్రస్థానం

### మండల స్పెషల్ ఆఫీసర్: పురంధర్



**పెనుబల్లి, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి) :** పెనుబల్లి మండల పరిధిలోని కొత్త కారాయి గూడెం గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇనుముల ప్రియాంక,ముత్తయ్య దంపతుల గృహములో మా ఇంటి మనిదీపం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ పురంధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యా, వైద్య, క్రీడారంగం తదితర అన్ని రంగాలలో మహిళలు సాధించే విజయాలు అగ్రస్థానంలో ఉన్నాయని మండల స్పెషల్ ఆఫీసర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పురంధర్ మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రోత్సహించాలని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేటి జన్మోత్సవ్ కార్యక్రమంలో భాగంగా న్యూ బార్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం ను బాలింతల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులందరినీ సన్మానించి అభినందించారు. ఏసిడిపిఓ మెహరున్నిసా పర్యవేక్షణలో ఇనుముల ప్రియాంక, ముత్తయ్య దంపతులను, కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్ బాక్స్, ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం పోషణ పక్వాడ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేంద్రయ్య, గ్రామ కార్యదర్శి ధనలక్ష్మి, ఏఎన్ఎంలు త్రివేణి, అరుణ, వెంకట నరసమ్మ, అంగన్వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, గ్రేస్ అమ్మ, సీతామహాలక్ష్మి, నాగ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.